పంచాయతీల పరిపాలన సార్థక్యానికి కొన్ని సూచనలు

ఆంధ్ర ప్రభుత్వ హయాంలో నాళనం చెయ్యబడిన గ్రామ సౌభాగ్యాన్ని పున రుద్ధరించి భారతదేశంలో గ్రామ పంచాయతీ రాజ్యం స్థాపనచేయాలని గాంధీజీ ఆశించారు. పంచాయతీలద్వారా అధికారాలు వికేంద్రీకరణ చేసి గ్రామ పరిపాలన సౌభాగ్యవంతం జేయాలని కాంగ్రెస్ వారు అధికారానికి రాకపూర్వం వదే వదే చెప్పుతూ వచ్చారు. అధికారానికి వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని 40 వ సూత్రంలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ప్రతిగ్రామాన పంచాయతీలు నెలకొల్పి వాటిని సమర్థమైన స్వపరిపాలనా సంస్థలుగా రూపొందించాలని ఆదేశించారు. స్వరాజ్యం వచ్చి కి నంవత్సరాలైనా పంచాయతీలకు సంపూర్ణ స్వరూప మివ్వలేదు సరికదా ప్రస్తుత చట్టం మేరకైనా అన్ని గ్రామాలకు పంచాయతీలు నిర్మించలేదు. ఆంధ్ర దేశంలో సుమారు పదివేల గ్రామాలుంటే నాలుగు వేల గ్రామాలకు మాత్రం పంచాయతీలు లేవు. ఇంకను ఆరువేలకు పైబడి గ్రామాలకు పంచాయతీలు నిర్మించవలసి వున్నవి. ఎప్పటి కప్పుడు పంచాయతీల నిర్మాణం పూర్తిచేస్తున్నామని మాత్రం ప్రకటించుచున్నారు. 1957 సంవత్సరాంతానికి ఆంధ్ర దేశంలో అన్ని గ్రామాలకు పంచాయతీలు ఏర్పాటు చేయబడునని కాంగ్రెసు మంత్రులు చెప్పుచున్నారు ఆచరణలో అది ఎంతవరకు జరుగుతుందో వేచి చూడవలసియున్నది.

భారతదేశంలో వివిధ రాష్ట్రీయములలో పలు విధాలైన పంచాయతీ చట్టములు అమలులో నున్నవి. అందు ఆంధ్రదేశంలో అమలులో నున్న పంచాయతీ చట్టంలో కొన్ని లోపము లున్నవి. పూర్వపు చట్టం కంటె కొంచెం అభివృద్ధికరమైనదే. కాని. చట్టం చేసిన నాటి యుద్ధేశములు మేరకు నేడు అమలు జరుగుట లేదు. ఈ నాడు చట్టంలోని లోపములను సరిదిద్ది వెంటనే సమగ్రమైన చట్టం తేలేక పోయినను, ఉన్న చట్టమునయినా పూర్తిగా అమలు జరుపుటకు ప్రభుత్వంవారు నిరాకరిస్తున్నారు.

పంచాయతీల సమస్య మూడు భాగములుగా విభజించి పరిశీలించి చూడవలసి వున్నది. నిర్మాణ పద్ధతి. ఆర్థిక స్తోమత. అధికారం.

నిర్మాణ పద్ధతి

1952 లో జరిగిన పంచాయతీల జనరల్ ఎన్నికలు 2 వ తరగతి పంచాయతీలకు చేతులు ఎత్తుట ద్వారా జరిపించారు. ఈ విధాన రహస్య ఎన్నికల విధానమునకే స్వస్తి చెప్పినది. ఎన్నికలు డివ్యూటీ పంచాయతీ ఆఫీసర్లు జరిపించారు. తప్పుడు లెక్కలు రికార్డుచేసిన సంఘటనలు, దరిమిలా సివిల్ కోర్టులలో దావాలు వేయబడి ఎన్నికలు రద్దు అయిన ఉదంతములు అనేకం వున్నవి. ప్రజల ఎదుట ఒకరు గెల్చినట్లు చెప్పి, డిక్లరేషన్‌లో మరొకరి పేరు వ్రాసి గెల్చింపన ఉదంతములు కూడా వున్నవి. కొంతమంది ఉద్యోగులు యీ ఎన్నికల విషయం విస్తృతవాదాలు. ఈ రకమైన ఎన్నికల విధానం రద్దుచేసి రహస్య ఎన్నిక విధానం అమలు పర్చవలసినదిగా ప్రజాస్వామిక వాదులు, రాజకీయపార్టీలవారు, పంచాయతీలు ఆందోళన చేశారు. ప్రభుత్వంవారి పద్ధతి మార్చుకొనక తప్పతంలేదు. ఇటుపైన జరుగబోయే ఎన్నికల రహస్య బ్యాలెట్ పద్ధతిని జరిపెద మన్నారు. ఇక నాల్గు మాసములలో పంచాయతీ జనరల్ ఎన్నికలు పూర్తిచేయవలసివున్నది. ఏ పద్ధతిని ఎన్నికలు జరుపదమో ఇంతవరకు ప్రభుత్వం ఒక నిర్ణయమునకు వచ్చినట్లుల లేదు. రహస్య బ్యాలెట్ పద్ధతికి స్వస్తిచెప్పి, బ్యాలెట్ కాగితంపై "మార్కు"చేసే విధాన మవలంబించ మన్నారని ఒక వదంతి. ప్రతి వోటరు పోలింగ్ ఆఫీసరు ఎదుటకు వచ్చి బహిరంగంగా తానెవరికి వోటు యివ్వదలచాడో వారి పేరు చెప్పే విధాన మవలంబించమన్నారనిఒకవదంతి. ఈ విధంగా రకరకాలైన వదంతులు వినబడుచున్నవి. అసలు ఎన్నికలే యివ్వట్లో జరిపేలా లేదని మరొక ప్రబలమైన వదంతి కూడా వున్నది.

కాగితంమీద "మార్కు" చేసే విధాన మును ప్రజాస్వామ్యవాదులు, రాజకీయపార్టీలు, మధ్యేవర్ పార్టీలు, పంచాయతీలు, అత్యధిక ప్రజాపక్షం విరసించుతూ ప్రభుత్వమునకు తీర్మానములు, విజ్ఞప్తులు, టెలిగ్రాములు పంపుచున్నారు. మద్రాసులో యీ విధానం కారణంగా 100 కి 15 మంది మాత్రం వోటు చేశారు. చదువుకొన్నవారే సరిగా "మార్కు" చేయలేక పొరపాటు పడుతూంటే మాటికి 90 మంది కి చదువురాని ఆంధ్ర దేశంలో, చదువుకున్నవారిలో నైనా అధికసంఖ్యాకులు సంతకం మాత్రం అతికష్టం మీద చేయగలిగిన ఈరోజులలో యీవిధానం అమలుజరపజూడడం ఎట్టి అవివేకమనిపించుకుంటుంది. కాన ప్రభుత్వం ఈ విధానమును వెనకకు స్వస్తిచెప్పాలి.

ఇక రెండవ విధానం మరీ అధ్వాన్నపు పరిస్థితులకు తీసుకొనిపోయేదిగావున్నది. ప్రజాస్వామిక దేశాలన్నీ రోజురోజుకు స్వేచ్ఛగా, రహస్యంగా, తేలికగా ఎన్నికలు జరుపు విధానం అవలంబించుచుండగా మన ప్రభుత్వం రోజురోజుకూ బహిరంగంగా, స్వేచ్ఛను అరికట్టేదిగా, తక్కువ వోట్లు పోలయే విధానం అవలంబించుచున్నారు. వోటరు బహిరంగంగా, క్యాండిడేట్ల ఏజంట్ల ఎదుట తాను ఎవరికి ఓటు యివ్వదలచినదీ చెప్పడమంటే ఆంధ్రదేశంలో పరిత్ర మంచుకు సాగుటకు బదులు ఒక శతాబ్దము వెనుకకు పోతోంది. ప్రజాస్వామ్యం నానాటికి దమునకు ప్రభుత్వం ఆర్థిక లోటు కారణంగా చూపడం సరైనదికాదు. పైగా, పంచాయతీల కున్న కొద్ది ఆర్థికావకాశములలోను ప్రధానమైన స్టాంపు డ్యూటీలో 3/8 వంతును జిల్లా బోర్డులకు యిచ్చుటకు 26-8-1955 తేదీన ఆంధ్ర అసెంబ్లీ నవరణబిల్లును ఆమోదించుట ద్వారా పంచాయతీలకు తీరని నష్టం కల్గించారు.

ఇక పోతే ఇంటి పన్ను, వృత్తి పన్ను, అడ్వాండ్ పెన్సులో 4 వ వంతుల మీద పన్నే రాబడి, పన్నుల వసూలు నిజంగా తీరాలంటే జరుగడంలేదు. ఇదే విధానం ప్రభుత్వం కొనసాగించిన పంచాయతీలు నామ మాత్రమైపోవు ననుటలో అతిశయోక్తి లేదు.

పంచాయతీల ఆర్థిక పౌష్టవం కొరకు రాష్ట్రీ పంచాయతీల మహాసభలో పెక్కు సార్లు సూచనలు చేయబడినవి. కాని, వాటిని ప్రభుత్వం పరిశీలించుటకు కూడా పూను కొనుటలేదు. క్రొత్త అవకాశములు కల్గజేయనప్పటికి చట్టంలో నున్న మేరకైనా అమలు జరుగునటుల చూడవలసిన బాధ్యత, ప్రభుత్వంపై నున్నది. ప్రభుత్వంపై కత్తిదీసుకొనివచ్చు బాధ్యత అన్ని పంచాయతీల పైనను, ముఖ్యంగా రాష్ట్రీ పంచాయతీ యూనియన్‌పై యున్నది.

అధికారాలు

పంచాయతీ అధ్యక్షుల, పంచాయతీ అధికారాలు చట్టములో చాలా యున్నవి. కాని, ఆచరణలో ఏవి కూడా సానియడం లేదు. ఉదాహరణకు 1 వ తరగతి పంచాయతీలకు కార్యనిర్వాహకోద్యోగులను నియమించి సర్వాధికారములు వారికి యిచ్చారు. పంచాయతీ తీర్మానములు సంవత్సరాలు గడచినా కూడా అమలుజరుపక నిరాకరిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వందల సంఖ్యలో నున్నారు. ప్రజలు తాము ఎన్నుకున్న అధ్యక్షుని, సభ్యులను త్రప్పుకుంటుగాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను త్రప్పుంచరు కదా? ప్రజలకు కావలసిన పనిని చేయుటకు లేదా చేయించుటకు అధ్యక్షునికి గాని పంచాయతీకిగాని అధికారం లేదు. ఈ విధంగా 1 వ తరగతి పంచాయితీ అధ్యక్షుల అధికారంలేని అధ్యక్ష స్థానాల పలంకరించ వలసి వస్తోంది.

ఇక రెండవ తరగతి పంచాయతీలు కూడా ప్రజల అవసరాలకు కావలసిన రోడ్డు నిర్మాణం మరుగుదొడ్ల నిర్మాణం మొదలగునవి చేయాలన్న అనేక రిపార్టుమెంటుల వారి కాంక్షన్లు, చెక్ మెమరండమ్ మెంట్లు కావలసి వుండుటచేత ఆచరణలో అసాధ్యమగు చున్నది. కడకు స్వాతంత్ర్యదినోత్సవములు, రిపబ్లిక్ దినోత్సవములు, ఆంధ్రరాష్ట్రీ అవతరణోత్సవం, ఆరోగ్య శిక్ష వారములు జరపాలనుకున్నా, బడిపిల్లలకు అటల పోటీలు జరిపి, పైస్థాయికి ప్రదర్శనములు జరిపించి బహుమతులు పంచాలన్నా కడి రూపాయల కంటె ఎక్కువ ఖర్చు చేయడానికి పంచాయతీకి అధికారం లేదు.

ఇక యిప్పటికి సంకుచితంగా పంచాయతీలకు సంక్రమించిన క్రిమినల్-సివిల్ అధికారములను కూడా ప్రభుత్వం రద్దు చేయ సంకల్పించినటుల తెలియుచున్నది. బొంబాయి మధ్య ప్రదేశ్ రాష్ట్రములలో పంచాయతీల సివిల్-క్రిమినల్ అధికారములు హెచ్చుచేస్తూ వుంటే మన ప్రభుత్వం వున్న కొద్దిపాటి అధికారాలు కూడా తగ్గు చేయ చూస్తోంది.

ఒకవక తరగతి పంచాయతీ ఎగ్జిక్యూటివ్

(మిగతా 6 వ పేజీలో)

అన్వేషణ ★

రచన

శ్రీ మందపాటి నాగిరెడ్డి

(యం. యల్. ఏ.)

కాని, మెంబర్లమీద కాని అవిశ్వాసం ప్రకటించి వెనక్కు పిలిపించే అవకాశం ఆ గ్రామ లేదా ఆయా వార్డుల వోటర్లకిచ్చుట సమంజసం. అదే సరైన ప్రజాస్వామ్యం. అంతేగాని ప్రజల విశ్వాసం చూరగొన్నామ, ఏ అయిదుగురో లేక ఆరుగురో సభ్యులకు విశ్వాసంలేదని ఆ అధ్యక్షుని పదవీచ్యుతుని చేయడం ప్రజాస్వామిక మనిపించుకోదు. ప్రభుత్వం పునరాలోచించి అధ్యక్ష ఎన్నికకు ప్రస్తుత విధానమే అమలులో వుండాలని కోరుచున్నాను.

ఆర్థిక స్తోమత

ఈ నాడు చాలా పంచాయతీలు ఆర్థికలోటు వలన ప్రజలకు అవసరమైనకనీస వసతులైనా చేయలేకపోవుచున్నాయి. ఇంటిపన్ను, వృత్తి పన్ను, ఆస్తి పరిపర్తనమీద పన్ను, భూమి సెస్సులో 4 వ వంతు, యాత్రికుల పన్ను, వ్యాపారవంతుల అమ్మకం పన్ను, మార్కెట్టు మీద వసూలు, చేపలుపట్టుటనుండి వచ్చు ఆదాయం, పోరంబోకులపై ఆదాయం, రెవిన్యూనుండి సూటికి పన్నెండున్నర తరి తరములైన వివిధ ముఖాలుగా పంచాయతీలకు డబ్బు రాబట్టుటను చట్టంలో అవకాశం కల్గజేయబడినవి. కాని, ఇం దేదియు సక్రమంగా అమలు జరుగుటలేదు. ఆస్తి పరిపర్తనమీద పంచాయతీలకు వచ్చు ఆదాయం తగ్గించుతూ ప్రభుత్వం చట్టం తెచ్చినది. హైకోర్టు తీర్పు మూలంగా మార్కెట్లమీద ఆదాయం లేకుండా పోయింది. చేపలు పెంచే అధికారమే పంచాయతీల కున్నది. కాని, వాటిని పేలంపేసే అధికారం రెవిన్యూ డిపార్టుమెంటుకే వుంచుకొనుటచేత దానిపై ఆదాయంకూడా పంచాయతీలకు సక్రమంగా వచ్చుటలేదు. పోరంబోకు భూములన్నీ పంచాయతీల పరం చేయాలని చట్టంలో వున్నా రెవిన్యూ డిపార్టుమెంటువారు అనుమతించుటలేదు. గ్రామంలోని కొన్ని పోరంబోకులు పి. డబ్ల్యు. డి. వారి ఆధీనంలో నున్నవి. చట్టంలో అవకాశం ఇచ్చినను ఈ విధంగా అన్నీ ఆవరోధములే కల్గుచున్నవి.

ప్రభుత్వం ఇవ్వవలసిన రెవిన్యూనుండి 12½% అంతవరకు ఒక్క పైసా అయినా యివ్వలేదు. భారతదేశంలోని ఇతర రాష్ట్రములలో నూటికి మూడు రూపాయలనుండి మువ్వదిమూడు రూపాయలవరకుయిస్తూండగా ఆంధ్రరాష్ట్రంలో మాత్రం యేమో ఇవ్వకపోవడమునకు ప్రభుత్వం ఆర్థిక లోటు కారణంగా చూపడం సరైనదికాదు. పైగా, పంచాయతీల కున్న కొద్ది ఆర్థికావకాశములలోను ప్రధానమైన స్టాంపు డ్యూటీలో 3/8 వంతును జిల్లా బోర్డులకు యిచ్చుటకు 26-8-1955 తేదీన ఆంధ్ర అసెంబ్లీ సవరణబిల్లును ఆమోదించుట ద్వారా పంచాయతీలకు తీరని నష్టం కల్గించారు.

ఇక పోతే ఇంటి పన్ను, వృత్తి పన్ను, స్టాంప్ డ్యూటీలో 4 వ వంతుల మీద కన్నే రాబడి, పన్నుల వసూలు సిబ్బంది జీతాలకే చాలడంలేదు. ఇదే విధానం ప్రభుత్వం కొనసాగించిన పంచాయతీలు నామ మాత్రమైపోవు ననుటలో అతిశయోక్తి లేదు.

పంచాయతీల ఆర్థిక పౌష్టవం కొరకు రాష్ట్రీ పంచాయతీల మహాసభలో పెక్కు సార్లు సూచనలు చేయబడినవి. కాని, వాటిని ప్రభుత్వం పరిశీలించుటకు కూడా పూను కొనుటలేదు. క్రొత్త అవకాశములు కల్గజేయనప్పటికి చట్టంలో నున్న మేరకైనా అమలు జరుగునటుల చూడవలసిన బాధ్యత, ప్రభుత్వంపై నున్నది. ప్రభుత్వంపై కత్తిదీసుకొనివచ్చు బాధ్యత అన్ని పంచాయతీల పైనను, ముఖ్యంగా రాష్ట్రీ పంచాయతీ యూనియన్‌పై యున్నది.

అధికారాలు

పంచాయతీ అధ్యక్షుల, పంచాయతీ అధికారాలు చట్టములో చాలా యున్నవి. కాని, ఆచరణలో ఏవి కూడా సానియడం లేదు. ఉదాహరణకు 1 వ తరగతి పంచాయతీలకు కార్యనిర్వాహకోద్యోగులను నియమించి సర్వాధికారములు వారికి యిచ్చారు. పంచాయతీ తీర్మానములు సంవత్సరాలు గడచినా కూడా అమలుజరుపక నిరాకరిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వందల సంఖ్యలో నున్నారు. ప్రజలు తాము ఎన్నుకున్న అధ్యక్షుని, సభ్యులను త్రప్పుంచుకుంటుగాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను త్రప్పుంచరు కదా? ప్రజలకు కావలసిన పనిని చేయుటకు లేదా చేయించుటకు అధ్యక్షునికి గాని పంచాయతీకిగాని అధికారం లేదు. ఈ విధంగా 1 వ తరగతి పంచాయితీ అధ్యక్షుల అధికారంలేని అధ్యక్ష స్థానాల పలంకరించ వలసి వస్తోంది.

ఇక రెండవ తరగతి పంచాయతీలు కూడా ప్రజల అవసరాలకు కావలసిన రోడ్డు నిర్మాణం మరుగుదొడ్ల నిర్మాణం మొదలగునవి చేయాలన్న అనేక రిపార్టుమెంటుల వారి కాంక్షన్లు, చెక్ మెమరండమ్ మెంట్లు కావలసి వుండుటచేత ఆచరణలో అసాధ్యమగు చున్నది. కడకు స్వాతంత్ర్యదినోత్సవములు, రిపబ్లిక్ దినోత్సవములు, ఆంధ్రరాష్ట్రీ అవతరణోత్సవం, ఆరోగ్య శిక్ష వారములు జరపాలనుకున్నా, బడిపిల్లలకు అటల పోటీలు జరిపి, పైస్థాయికి ప్రదర్శనములు జరిపించి బహుమతులు పంచాలన్నా కడి రూపాయల కంటె ఎక్కువ ఖర్చు చేయడానికి పంచాయతీకి అధికారం లేదు.

ఇక యిప్పటికి సంకుచితంగా పంచాయతీలకు సంక్రమించిన క్రిమినల్-సివిల్ అధికారములను కూడా ప్రభుత్వం రద్దు చేయ సంకల్పించినటుల తెలియుచున్నది. బొంబాయి మధ్య ప్రదేశ్ రాష్ట్రములలో పంచాయతీల సివిల్-క్రిమినల్ అధికారములు హెచ్చుచేస్తూ వుంటే మన ప్రభుత్వం వున్న కొద్దిపాటి అధికారాలు కూడా తగ్గు చేయ చూస్తోంది.

ఒకవక తరగతి పంచాయతీ ఎగ్జిక్యూటివ్

(మిగతా 6 వ పేజీలో)

"వంటెత్తు"

భార్య వీరమ్మ మహా యిల్లాలు. 'సీత'ఒక్కత్తే వారి కూతురు సీతకు పదైనిమిదేళ్లు నిండాయి. ఆమెకు పెళ్ళయి ఆరు నెలలు కావస్తూంది.

వదహారేళ్ళు నిండకుండా చనిపోయిన 'చిరంజీవి' ఆ గర్భదరిద్రుడయిన 'దనయ్య' ఎలాంటివారో ధర్మయ్యకూడా అలాంటివాడే. అనక ఆతనిపేరు 'అధర్మయ్య' అనిపెడితే బాగుండేదేమో. పొర్లకు నామదేయుడై యుండేవారు. నంవత్ర పెరిగే కొలదీ, ఆతని దురాశ కూడా పెరిగిపోతూనే ఉంది. ఎవరినెత్తో కొట్టి వారి సొత్తు ఎదేసుకోడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. వ్యవసాయం స్వయంగా చేస్తాడు. పాలికాపులకు సరిగ్గా జీతా లీయడు. వడ్డీ వ్యాపారం కూడా ఉంది. ఆతని దగ్గర పెట్టిన వస్తువులు హరిజనులయినా మళ్ళీ విడిపించుకోలేడు. వడ్డీలకు వడ్డీలు కడతాడు. ఎక్కువ నెలలు కలపుకూడు. మూడు సంవత్సరాలకి ఒక్కసారి వచ్చే అధిక మాసం, అతని సొంత పంచాంగంలో సంవత్సరానికి మూడుసార్లు వస్తుంది. ఊళ్ళో రైసుమిల్లు కూడా ఆతనికి ఉంది. బ్లాక్ మార్కెట్ చెయ్యడంలో ఆతను అందెవేసిన చెయ్యి. ఆనక ఆతను బ్లాక్‌మార్కెట్ సృష్టికాదుదేమో అనిపిస్తుంది. దొంగ వర్తకాలన్నీ ఆతనికి కరతలామలకం. గ్రామాధికారులకు కూడా ఆతనంటే సింహస్వప్నం. తన యింటి చుట్టూఉన్న పొయగువారి స్థలాలన్నీ కలిపేసుకున్నాడు. ఇంటిచుట్టూ పెద్ద ప్రహరీ కట్టించేశాడు. బాకీయార్లో కూడా ఆతనికి కాస్త ప్రవేశముంది. కాని, ఒక పార్టీ అంటూ లేదు. ఎవర్తికే మూములకు పన్నులు తీసేస్తారో వారే నా పార్టీవారు అంటాడు. కాని, అలా అని ప్రచారం చేసి ఓడిపోయిన పార్టీని ఆ క్షణంలో విడిచిపెట్టి గెలిచిన పార్టీ పేపు చేరిపోవడం ధర్మయ్యకు వెన్నతో పెట్టిన విద్యే! నాకు కావలసింది "డబ్బు" అని బాహాటంగా చెప్పుకుంటాడు కూడాను. అన్యాయం చేసుకుపెట్టి ఎవరినైతే కాను ఆపకష్టాలు పాల్జేశాడో, వారినే స్వార్థంతో మళ్ళీ ఇచ్చి వంపేడ్డురూ, మీ కాళ్ళకి దణ్ణం పెడ తా అన్నాడు వీరమ్మ. ధర్మయ్య మనసు కరగలేదు.

"నే నెంత చెప్పితే అంతే! అట్టే గట్టిగా మాట్లాడితే, ఆనలికి చెడతావు జాగ్రత్త. బంగారం వస్తున శుక్రవారం ఇమ్మంటా వేంటి? నాకూ కొన్ని జ్ఞానం తెలుసు! నేనూ యేత్తింది మనిషి జన్మే! అన్నాడు కోపంతో. గడప అవతలఉన్న వీరమ్మ ఈ సంభాషణంతా వింటూనే ఉంది. అప్పలమ్మ పరిస్థితి చూసి ఆమెకి జాలి కలిగింది.

"మన వస్తువు ఎవరికన్నా ఇచ్చేటప్పుడు శుక్రవారం పట్టింపు వుండాలి గాని, ఎవరి వస్తువు వారి కిచ్చేయడానికి శుక్రవారా మెందు కంటండీ? పాపం! ఆనతల పొలాల్లో పని చేసుకొనేవాళ్ళు! ఇచ్చేసి పంపేయరాదూ?" అని వీరమ్మ అనగానే, ధర్మయ్య తాచుపాములాగ లేచి,

"ఓహో! ఇలాంటి రూల్సులు నాకూ తెలుసు! అదముందు సీటులు చెప్పుతుంటే, చిత్తం, చిత్తం అని చేతులు ముడుచుకునే రకం కాదు నేను. లోపలికి వెళ్ళి నీ పని నువ్వు చూసుకో!" అని గట్టిగా దబాయించగానే, చిన్నబోయిన ముఖంతో వీరమ్మ లోపలికి వెళ్ళిపోయింది.

"అప్పులమ్మా! వెళ్ళు, నేను చెప్పానుగా" అని ధర్మయ్య అనగానే—

"మూలాంటి పిడోళ్ళంటే వారాలి కూడా వగే!" అని ఉస్సురంటూ వెళ్ళిపోయింది అప్పులమ్మ.

• • •

ధర్మయ్య ఆ పూరికి మోతుబరి రైతు. పంద ఎకరాల నుక్షేత్రం ఉంటకనికి. ఆతని దగ్గర ఒక్కటే కొడుకు. మంచి భూస్థితి ఉంది. పిల్లవాడు పట్నంలో విద్యే చదువుతున్నాడు, మంచి రూపసి. ఆ పిల్లవాడికి తన కూతుర్ని ఇద్దామని ధర్మయ్య తలపోశాడు. ఇల్లరికం రానాడని ఆ పిల్లవాడు నమ్మతింపలేదు. అయినా ఆతనికి సీతను ఇద్దామ ని ధర్మయ్య నిశ్చయించుకున్నారు. వదిపేలు కట్నమిచ్చి లాంచనాలు ఘనంగా జరుపుతానని ధర్మయ్య చెప్పినా పిల్లవాని తండ్రి ఒప్పుకున్నాడు కాదు, వదిహేను వేలకి ఒక పైసా తగ్గించనన్నాడు. "అలా అయితే నే నా కొడుక్కి పెళ్ళిచేస్తాను. లేకపోతే బ్రహ్మచారిగానే ఉంచేస్తాను." అని ఆతను తచ్చి తంగా చెప్పగానే ధర్మయ్య మళ్ళీ పెళ్ళి మాటలు జరపడం మానుకున్నాడు. అంతకట్నం ఎవడిస్తాడో చూద్దాం కదా!" అని అని ఊరుకున్నాడేకాని, మనసు మాత్రం ఆ పిల్లవానిపేపే వుంది.

ఉన్నట్టుండి తన గ్రామమునకు ఆ పిల్లవాణ్ణి తన కూతురికి, వదిహేను వేలకి రైతు చేసుకున్నారు. కాంబూలాలు పుచ్చుకోడంకూడా అయినట్లు ధర్మయ్యకి తెలిసింది. ధర్మయ్య రెచ్చిపోయారు. తన అస్తంతా అన్యాక్రాంతమయిపోయినంత బాధపడ్డారు. ఎదుగు వరుగున, మునసబు దగ్గరకు వెళ్ళి "ఇది ధర్మమా, నీతి? నేను వేరం సాగిస్తూన్న సంబంధానికి నువ్వు అడ్డం వెళ్ళి కాంబూలాలు పుచ్చుకుంటావా? నీకూ నాకూ వున్న స్నేహం తప్పేశావే? వరేనా?" అని మునసబుని విమ్మరంగా అడిగారు. మునసబుకి ధర్మయ్యఅంటే వక్కటెదురు వుంది గాని, ధర్మయ్యతో కచ్చితంగా మాటాడ్డానికి ఆతను జంకలేదు. "నువ్వు వేరం సాగించి విడిచిపెట్టేశాక, నేను ఆ సంబంధం కాయంచేసుకున్నాను. ఇందులో నా తప్పేమీ లేదు. కాంబూలాలు పుచ్చుకోడం కూడా అయింది. ఇప్పుడు నేను చేసేదేవుంది? అన్నాడు మునసబు దీమాగా.

ధర్మయ్యకు కోపం అగిందికాదు. ఇంత వరకూ ఆ ఊళ్ళోనేకాదు; చుట్టుపట్ల గ్రామాల్లో కూడా, ఆతని కతికి యెదురు లేదు; ఆతని మాటకు తిరుగులేదు. ఆతను ఆడింది ఆట, పాడింది పాటగా, సాగిపోయింది. ఇప్పుడు తనను బాగా యిరికిఉన్న మునసబు తనకి వ్యతిరేకంగా, తన ముందు నిలిచి మాటాడ్డంతోనే ఆతనికోపం హద్దుమీరిపోయింది. "ఈ పెళ్ళెలాచేస్తావో చూస్తానులే! ఈ రోజుతో ఈ గ్రామంలో నువ్వయినా ఉండాలి! నే నయినా ఉండాలి!" అని మీసం మెలిపెడుతూ వెళ్ళిపోయారు.

ఆవేళే ధర్మయ్య పిల్లవాని తండ్రి దగ్గరకు వెళ్ళి ఇరవైవే విస్తానన్నారు. ఆతను ఒప్పుకున్నాడు. వంతం నెగ్గించుకున్నందుకు ధర్మయ్యకు తృప్తికలిగింది. ఇంకో ఐదు వేల రూపాయలు ఖర్చుపెట్టి చాలా మనంగా తన కూతురు సీతపెళ్ళిచేశాడు ధర్మయ్య.

పెళ్ళయ్యాక ఒకవారం రోజులపాటు అత్తవారింట్లోవుండి తర్వాత, చదువుకోడానికి ఎట్టం వెళ్ళిపోయాడు అల్లుడు సొమ్ము పోయినా, అన్నీ కలిగిన అల్లుడు దొరికినందుకు ధర్మయ్యకు సంతోషంగానే ఉంది. వీరమ్మ ఆనందానికి హద్దే లేదు.

ఆనాటినుంచీ ధర్మయ్య తన గ్రామ మునసబుమీద కక్ష వహించాడు. ఆతని మునసబుగిరీ ఊడదీయించి ఆతన్ని మూడు చెరువుల నీళ్ళు తాగిస్తానని బాహాటంగా సలుగురు ఉన్నచోటా ప్రతిజ్ఞలు చేస్తున్నాడు. అల్లుడికి ఇచ్చిన కట్నం ఇరవైవేలూ, బర్సులు ఐదువేలూ మొత్తం ఇరవైయైదువేలూ తూడదీయడానికి ఎన్ని దురంతాలు చెయ్యడానికయినా అతను జంకడంలేదు.

• • •

వీరి అరుగుమీద వరక కుర్చీలో కూర్చొని ధర్మయ్య చుట్టచుట్టుకొంటున్నాడు. ఆతని యింటికి యాభై గజాలు చుట్టూ ప్రహరీ ఉంది. ఎవరయినా ఆతని ఇంట్లోకి రావాలంటే, ఆవరణ గుమ్మంనుంచే రావాలి. పది గంటలదాటేశేగాని ఆ గుమ్మం మూసేయడం అలవాటులేదు. అప్పటికి రాత్రి సుమారు యెనిమిది గంటలవుతుంది. సుమారు పది మంది హరిజనులలోనికి ప్రవేశించి, ధర్మయ్యకు నమస్కారాలుచేసి నిలబడ్డారు.

"ఎందుకొచ్చారురా మీరు?" అన్నాడు ధర్మయ్య.

అందులో ఒకడు ముందుకువచ్చి, "బాబూ! మా రెండువళ్లోని పిల్లు తాగలేక వచ్చిపోతున్నా వంటి." అన్నాడు.

"ఏం?"

"ఏంటా పనరెక్కి పోయింపండి."

"ఎందుకు!"

"పెద్దవళ్లో మీరు సింతకలవ ఊరయులకూ ఐదువేల రూపాయలు నువాయా సంగా గదించుకోగలిగాను కదా అని సంబరపడుతూ మళ్ళీ పక్కమీద వాలారు.

ప్రొద్దుట ఎనిమిది గంటల ప్రొద్దెక్కగానే, వీరమ్మ మంచంమీద పడుకున్న భర్తను లేపి "బయట మిమ్మల్ని యెవరో పిలుస్తున్నా రండి!" అన్నది. ధర్మయ్య కంగారుగా కళ్ళు నలుపుకొంటూ—

"ఎవరో కనుక్కోలేక పోయావా?" అన్నారు.

"పొరుగూరట! రాత్రి మన అరుగుమీద గదిలో పడుకున్నారట!" అన్నది వీరమ్మ.

ధర్మయ్యకు వణుకు పుట్టింది. మాట తడబడింది. "రాత్రి మనింటిపద్ద పడుకున్నాడా?" అన్నాడు వణికిపోతూ.

"అంత మరుపేమిటండీ? రాత్రి మనింటో భోజనంచేసి నడదట! దాచిపెట్టమని మీ చేతికి డబ్బునంచి యిచ్చేడటగా!" అన్నది వీరమ్మ.

ఈసారి ధర్మయ్యకి గుండె ఆగిపోయింది. చేతులారా దండి తప్పెట్టినవాడు ఎలాగ బ్రతికాడు? అని ఆశ్చర్య పడ్డాడు. ఒళ్ళంతా చల్లబడిపోతూన్నట్టయింది తనకి. ధర్మయ్యకు దెయ్యాలు, భూతాలూ అంటే బాలా నమ్మకం. దేవుడు లేడన్నా ఒప్పుకుంటాడు కాని, దెయ్యాలూ భూతాలూ లేవంటే అతను నమ్మడు. కొరవిదయ్యాల గురించి ఆతనికి ఎన్నో కథలు తెలుసు. రాత్రి తనచేత హత్యచేయబడ్డ అతిథి తప్పకుండా దెయ్యమై వచ్చాడేమో అని భయపడుతూ భార్యతో, "ఇదిగో! పెల్లగా అరుగు వేపు గదిలోకి వెళ్ళి కిటికీలోనుంచి, ఆ వచ్చిన వాడి కాళ్ళు పరీక్షగా చూసి, 'మడమలు' ముందుకి, పాదాలు వెనక్కి ఉన్నాయేమో కనిపెట్టు" అన్నారు.

"ఎవళ్ళకయినా 'మడమలు' ముందుకి పాదాలు వెనక్కి ఉంటాయా? మీకు మతి పోయినట్టుంది" అని వీరమ్మ లోనికి వెళ్ళిపోతూంటే ఆమెని ధర్మయ్య ఆపి "అదికాదే పిచ్చిదానా! దెయ్యాల కాళ్ళకి 'మడమలు' ముందుకి, పాదాలు వెనక్కి ఉంటాయి. వీరు దెయ్యమేమో అని అనుమానంగా ఉంది! ఒకసారి చూసిరా" అన్నాడు ధర్మయ్య. వీరమ్మ నిర్లక్ష్యంగా భర్తను చూసి.

"నాకు ఇలాంటి శాస్త్రరాలు తెలీవు. ఆ దెయ్యాలేంటో, భూతాలేంటో మీరే చూసి రాండి! ఆనతల దూర అరుస్తూంది! పొలు తీసుకోవాలి" అంటూ లోనికి వెళ్ళిపోయింది. ధర్మయ్యకు వచ్చి వెలక్కాయ గొంతుపడ్డట్టయింది. ఇయటనుంచి కేకలు వినపడుతున్నాయి. "ఆ గొంతు ఆతనిదే! సందేహం లేదు" అని అనుకున్నారు ధర్మయ్య తనలో.

ధర్మయ్య మెల్లగా నక్కుతూ, నుసుగుతూ, అరుగువేపు గదిలోకి వెళ్ళి కిటికీలో నుంచి చూశారు. ఆతని అనుమానం తీరిపోయింది. పొదాలు ముందుకే వున్నాయి. దెయ్యం కాదని స్థిరపరచుకున్నారు. కాని, "ఇతను యెవరు? రాత్రి వీన్ని నేను బాకుతో పొడిచి చంపి, చేతులారా కిప్పెట్టి, మట్టి రేగకుండా, దొడ్డోవున్న రాతిబండ దొర్లించి దానిమీద పెట్టేశానే. వీడెలాగ బతికాడు? ఇదంతా చిత్రంగానే వుంది. దెయ్యాలు అనేక మాయలు చేస్తాయి. దెయ్యాల శాస్త్రం బాగా తెలిసిన వన్ను మోసం చెయ్యడానికి ఈ దెయ్యం మాయ బాగా కాలం దాల్చిందేమో" అని తికమకపడుతూ గదిలోనే ఉండి పోయారు. బయటనుంచి "ఏవండోయ్! బన్నుకి పైమయిందండీ! తొరగా రండీ! వేగిరం వెళ్ళిపోవాలి!" అంటూ అతిథి కేకలు పెడుతున్నారు. ధర్మయ్యకు పెట్టిందాయె. అరుగుమీద గదిలో మంచంవేసి ఏవీ తోచింది కాదు. కాస్త ధైర్యం తెచ్చుకుని, గుడికి వేటపోతు చెప్పున్నంత గాఢరాతో బయటకు వచ్చి, "ఏం? మీరెవరు?" అన్నారు ధర్మయ్య భయపడుతూ.

"రాత్రి అరుగుమీద గదిలో పడుకున్నాను కదండీ! మీచేతికి డబ్బు నంచి ఇచ్చాను కదా! అదిలాగ ఇవ్వండి. బన్ను వెళ్ళిపోయేలా వుంది" అన్నాడు అతిథి. ఏమి చెయ్యడానికీ